ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -115 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 9 ఫిబ్రవరి 2025

ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం

ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు

జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి


పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం

చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి

ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

3లో










# ఢిల్లీ గడ్డపై కమల వికాసం

## ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు

### ప్రధాని మోదీ



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి

ఆప్ ను చిత్తు చేసి ఢిల్లీ పీఠం

చేజిక్కించుకున్న కాషాయ దళం

విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ

ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారని వెల్లడి

అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో

కూరుకుపోయారని విమర్శలు

2లో

## 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

### విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ



అమరావతి,ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి : ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది.ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష,మిగతాది 3లో...



## రామ్ గోపాల్ వర్మకు మరో కేసులో నోటీసులు

2019లో 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' సినిమా తీసిన వర్మ

తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ బండారు వంశీకృష్ణ ఫిర్యాదు

కేసు నమోదు చేసిన సీఐడీ పోలీసులు

2లో

## రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

ఆర్థికమంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి



2లో

## ప్రధానిపై నమ్మకంతోనే ఢిల్లీలో బీజేపీకి పట్టం..!

ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని

కష్టాల నుంచి బయటపడ్డారు


ఢిల్లీ న్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన

ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల

ఆకాంక్షలు పట్టించుకోలేదని వెల్లడి

ఓటేసిన పాపానికి ప్రజలను కాటేశారని విమర్శలు

అమరావతి,ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రోజు ఢిల్లీలో బీజేపీ గెలుపు, కేవలం ఢిల్లీ ప్రజల గెలుపు కాదని... ఇది దేశ ప్రజల గెలుపు కూడా అని అభివర్ణించారు. పీపుల్స్ ఫస్ట్ అనే మోడల్ మాత్రమే పని చేస్తుందని ఈ ఎన్నిక మరోసారి నిరూపించిందని అన్నారు.



2లో

## కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్‌తో ఏపీ మంత్రి డోలా భేటీ ..



రావాల్సిన బకాయిలపై వినతి

పీఎం అజయ్ ఆదర్శ గ్రామ్ స్కీం కింద 526 గ్రామాలకు రూ.110 కోట్లు విడుదల చేయాలని మంత్రి వినతి

75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ.245 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి

2లో

# త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

## కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ



న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమీహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి- అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్‌ఓ ÷నైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించనున్నారు. ఈ ఏడాది జనవరి తొలివారం రైలు కోటాలో 30-40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించబోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబాటులో ఉంటాయి. ఇందులో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గత నెలలో భారతీయ రైల్వేశాఖ 24 వందే భారత్ స్లీపర్ రైలు 50 రేకుల కోసం ఆర్డర్ వచ్చింది. రాబోయే రెండేళ్లలో సిద్ధమయ్యే అవకాశం ఉంది. 2026-27 సంవత్సరంలో 24 సెట్స్ ఉత్పత్తి కానున్నాయి. ఇది రైల్వే టెక్నాలజీలో భారత్ స్వావలంభనను మరింత బలోపేతం చేస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు

**: ప్రధాని మోదీ**

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి**

**ఆప్ ను చిత్తు చేసి ఢిల్లీ పీఠం**

**చేజిక్కించుకున్న కాషాయ దళం**

**విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ**

**ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారని వెల్లడి**

**అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు**



ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :
గతంలో ఎన్నడూ లేనంతగా హొరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. "ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు.
ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల్లో వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టడమే కాంగ్రెస్ పని అని మండిపడ్డారు.


# తట్టుకోలేవ్ పుల్లారావు..

## విడదల రజిని స్ట్రాంగ్ వార్నింగ్



అమరావతిఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :
తనపై అక్రమ కేసు నమోదు చేశారంటూ మాజీ మంత్రి విడదల రజిని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కుట్రతో తనతోపాటు తన కుటుంబ సభ్యులపైనా అక్రమ కేసులు బనాయిస్తున్నారని చెప్పారు. తనకే కాదు ఎమ్మెల్యే పుల్లారావుకు కుటుంబం ఉందన్న విషయం గుర్తించుకోవాలని.. తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు.మాజీ మంత్రి విడదల రజిని ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం తనను టార్గెట్ చేయడాన్ని ఆమె సహించలేకపోతున్నారు. అక్రమ కేసులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలతో సంబంధంలేని తన వాళ్లను కేసుల్లో ఇరికిస్తున్నారని విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఏడేళ్ల రాజకీయ అనుభవం ముందు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాతికేళ్ల రాజకీయ అనుభవం ఎందుకూ పనికిరాదని అన్నారు. "తనకు ఇంకా నాలుగేళ్ల అధికారం ఉందని ఎమ్మెల్యే పుల్లారావు అనుకుంటున్నారు. మమ్మల్ని (వైసీపీ నేతలు, కార్యకర్తలు) వేధించొచ్చని అనుకుంటున్నారు. కానీ, నాకు ఇంకా వయసు ఉంది. మరో 30 ఏళ్లు ... దేవుడు కరుణిస్తే 40 ఏళ్లు రాజకీయాల్లో ఉంటా అప్పుడు ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా, వదిలేది లేదంటూ" స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు విడదల రజిని.అక్రమ కేసులు పెట్టి తనను తన కుటుంబ సభ్యులను భయపెట్టలేరన్న విడదల రజిని, కేసులకు భయపడమని మరింత బలంగా ఎదుగుతామని అన్నారు. నాలుగేళ్లు అధికారంలో ఉందని దోపిడీలు, దౌర్జన్యాలు, ఇల్లీగల్ పనులు చేసి సంపాదించుకుందామని అనుకుంటున్నారేమో.. నేను మరో 30 నుంచి 40 ఏళ్లు రాజకీయాల్లో ఉంటా.. మీరు ఎక్కడున్నా లాక్కొచ్చి వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. కట్టుకథలు అల్లి తమపై కేసులు పెడుతున్న ఏ ఒక్కరినీ మరచిపోమని, వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.
అధికారులు అంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పిన రజిని.. అక్రమాలకు కొమ్ముకాయొద్దని హితవు పలికారు. కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, అలాంటి వారు భవిష్యత్ లో తగిన పరిణామాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే పుల్లారావుతోపాటు టీడీపీ నాయకులు, అధికారులు ఏం చేసినా రియాక్షన్ కు సిద్ధంగా ఉండాలని, ఆ రోజు కచ్చితంగా వస్తుందని అన్నారు. మీ అందరి సంగతి తేలుస్తామని రజని వార్నింగ్ ఇచ్చిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## లిక్కర్ వ్యవహారంతో ప్రమేయం ఉన్న కుటుంబాలు బాగుపడవు: చంద్రబాబు



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి మిత్రపక్షం బీజేపీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, ఏపీ సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఢిల్లీ ప్రజలు బీజేపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారని వివరించారు. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వానికి, సుస్థిర పాలనకు పట్టం కట్టారని... ఇది దేశ ప్రజలందరి గెలుపు అని అభివర్ణించారు. ఢిల్లీ ప్రజలు కొంత సమయం తీసుకున్నారు కానీ మన ఏపీ ప్రజలు బటన్ నొక్కే కార్యక్రమానికి విసుగొందారు. గత ఐదేళ్లలో పాలకులు చిన్న, పెద్దా లెక్కలేకుండా ఇష్టానుసారంగా మాట్లాడారు. లిక్కర్ లో జోక్యం చేసుకున్న కుటుంబాలు బాగుపడవు. అది పాపిష్టి డబ్బు. పేదవారి ఆరోగ్యాన్ని నాశనం చేసి ఎంజాయ్ చేసే అధికారం పాలకులకు లేదు. లిక్కర్ మాఫియాను నడిపారు. వ్యవస్థలను నాశనం చేశారు. దేవతలు ధ్యానం చేసిన రుషికొండ ప్రాంతంలో ప్యాలెస్ కట్టుకున్నారు. ఢిల్లీలోనూ శీష్ మహల్ కట్టారు. అక్కడా, ఇక్కడా ప్యాలెస్ లోకి వారు వెళ్లలేదు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. విధ్వంసం చాలా సులభం. నిర్మాణాత్మకంగా పనిచేయడం చాలా కష్టం. పాలకులు ఎవరైనా ప్రజలకు సంక్షేమం అందించి , రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. అదే సుస్థిర పాలన. నా అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ 60 దేశాల్లో నిరసనలు తెలిపారు. తెలంగాణలోనూ నిరసనలు జరిగాయి. వాటిని అణగదొక్కాలని చూశారు. కానీ ఏమైందో అందరం చూస్తున్నాం. ఒకప్పుడు కమ్యూనిస్టులు బలంగా ఉన్నారు. నేడు ఆదరణ కోల్పోయారు. 1995లో నేను ప్రజలను చైతన్య పరిచాను. నేడు నరేంద్రమోదీ అదే చేస్తున్నారు. నేడు ప్రజలకు సంతృప్తి కలిగే పాలన అందిస్తున్నాను. ఏ ఆఫీసర్, ఏ కార్యకర్త తప్పు చేసినా నాదే బాధ్యత. సాంకేతికత సాయంతో ఫైల్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని నేను మంత్రులకు చెబితే వక్రీకరించి రాస్తున్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ప్రజలను మభ్య పెట్టి ఇష్టానుసారంగా పక్కదారి పట్టిస్తున్నారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# రామ్ గోపాల్ వర్మకు మరో కేసులో నోటీసులు ఇచ్చిన ఏపీ సీఐడీ

అమరావతి,ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :
టాలీవుడ్ వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మను వరుస కేసులు వెంటాడుతున్నాయి. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లను కించపరుస్తూ పెట్టిన పోస్టులకు సంబంధించిన కేసులో నిన్న పోలీసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో వర్మను దాదాపు 9 గంటల పాటు పోలీసులు ప్రశ్నించారు. ఇదే సమయంలో వర్మకు మరో కేసులో ఏపీ సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. గుంటూరు సీఐడీ సీఐ తిరుమలరావు నోటీసులు అందజేశారు. ఈ నెల 10న గుంటూరులోని సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసు వివరాల్లోకి వెళ్తే... 2019లో 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' అనే సినిమాను వర్మ తీశారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా తీశారంటూ గత ఏడాది నవంబర్ 29న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు వర్మపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేశారు.

## కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్‌తో ఏపీ మంత్రి డోలా భేటీ ..

# రావాల్సిన బకాయిలపై వినతి

అమరావతి,ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కేంద్ర మంత్రులను కోరారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్, సహాయ మంత్రి రామ్ దాస్ అథవాలేతో సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా, పీఎం అజయ్ ఆదర్శ గ్రామ్ స్కీం కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన 526 గ్రామాలకు రూ.110 కోట్లు విడుదల చేయాలని కోరారు. 75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ.245 కోట్లు, పీఎం అజయ్ కింద డా.బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.193 కోట్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం నిధులు రూ.95.84 కోట్లు విడుదల చేయాలని కోరారు.
దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టల్స్ నిర్మించాలని, 23 ఏళ్ళు దాటిన దివ్యాంగులకు వసతి గృహాల్లో ఉండేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని మంత్రి డోలా కేంద్ర మంత్రులను కోరారు. వీటన్నింటికి వారు సానుకూలంగా స్పందించారని, ఆంధ్రప్రదేశ్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చినట్లు మంత్రి డోలా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

## ప్రధానిపై నమ్మకంతోనే ఢిల్లీలో బీజేపీకి పట్టం..!

27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని, ఇది చారిత్రాత్మకం అని వివరించారు. కొందరు నేతలు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు. ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని... కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు.
అయితే... ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

## 10న చంద్రబాబు అధ్యక్షతనబ్యాంకర్ల సమావేశం

228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

# రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

## ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి : డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. 'రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం' అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు- రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 9 ఫిబ్రవరి 2025

# ఢిల్లీ గడ్డపై కమల వికాసం



**ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం**

**ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు**

**జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి**

**పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం**

**చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి**

**ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ**

**న్యూఢిల్లీ,**,ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజీవ్రాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజీవ్రాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజీవ్రాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజీవ్రాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజీవ్రాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజీవ్రాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

## శీష్‌మహహల్ ఆరోపణలతో

# ఉక్కిరిబిక్కిరి

**ఆమ్ ఆద్మీకి అద్దాల మేడ ఎలా అంటూ విమర్శలు**

**అవినీతి వ్యతిరేక ఉద్యమంతో రాజకీయాల్లోకి కేజ్రీవాల్**

**అన్నా హజారే సూచనలు సైతం పాటించని నైజం**




Image tweeted by @TajinderBagga

**న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి : : 2011 దిల్లీ జంతర్‌మంతర్.. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నాహజారే దీక్ష.. ఆ వేదికపై కళ్లద్దాలు పెట్టుకొని అటూ ఇటూ తిరుగుతున్న ఒక మధ్యవయస్కుడు మీడియా దృష్టిలో పడ్డాడు. మధ్యతరగతికి ప్రతిబింబంగా ఉన్న ఆయనే అరవింద్ కేజీవ్రాల్. అన్నా హజరే ఉద్యమంతో ఎదిగి అనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీని నెలకొల్పి దేశంలో అవినీతి వ్యతిరేక ఉద్యమకారులకు ఆశాకిరణంగా కనిపించాడు. ఎమర్జెన్సీ కాలంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఉద్యమం తరహాలో దేశానికి ఆదర్శవంతంగా మారుతాడని ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షించారు. అయితే జన్‌లోక్‌పాల్ అని నినదించిన కేజీవ్రాల్ కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుబెట్టి తన అధికార నివాసాన్ని మరమ్మతులు చేసుకోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది. ఢిల్లీ ఓటర్లకు దేశంలోని ఇతర ప్రాంతాల ఓటర్లకు చాలా తేడా ఉంటుంది. ఎక్కువ మధ్యతరగతి ఉద్యోగ ఓటర్లతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వారితో సహజంగానే చైతన్యం ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఆయన సారథ్యంలో ఏర్పడిన ఆమ్‌ఆద్మీ పార్టీకి వారు మద్దతు ప్రకటించారు. స్థాపితమైన కొద్దినెలల్లోనే 2013లో జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లకు గాను ఏకంగా 28 సీట్లు గెలుచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొద్దికాలానికే పడిపోవడంతో 2015లో ఎన్నికలు నిర్వహించగా ఏకంగా 67 సీట్లు గెలవడంతో ప్రధాన రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. తరువాత 2020లో జరిగిన ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకున్నారు. మరోసారి విజయం సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో ఓటమి పాలవడం గమనార్హం. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నాహజారే అప్పట్లో కేజీవ్రాల్‌ను పార్టీ పెట్టవద్దని కోరారట. అయితే అందుకు భిన్నంగా కేజీవ్రాల్ ఆమ్‌ఆద్మీని నెలకొల్పి దిల్లీ అంటే ఆమ్ ఆద్మీకి కోటగా మార్చాడు. మూడోసారి సీఎంగా ఉన్న పదవీకాలంలో ఆమ్‌ఆద్మీ అవినీతి ఆరోపణలతో కూరుకుపోయింది. పలువురు మంత్రులతో పాటు సీఎంగా ఉన్న కేజీవ్రాల్ మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సివచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ అదే ఆరోపణల్లో కూరుకుపోవడంపై మీడియాలోనూ, ప్రజల్లోను పెద్ద ఎత్తున చర్చజరిగింది. సంప్రదాయ రాజకీయపక్షాలన్నీ అవినీతితో ఉన్నవని ఆరోపించిన కేజీవ్రాల్ అందుకు భిన్నంగా పార్టీ నిర్మాణం ఉంటుందని ప్రకటించినా ఆచరణలో విఫలమయ్యాడు. దిల్లీ సీఎం అధికార నివాసానికి దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు 'కాగ్' నివేదిక పేర్కొనడం భాజపాకు ఆయుధమైంది. విపక్షాలు ఇదే అంశాన్ని భారీ ఎత్తున ప్రచారం చేశాయి. దిల్లీ ఓటర్లలో ఎక్కువమంది విద్యాధికులు కావడంతో ఈ అంశాన్ని గుర్తించారు. కేజీవ్రాల్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. హరియాణా ప్రభుత్వం యమునానది నీటిని విషంగా మార్చి సరఫరా చేస్తుందన్న ప్రచారం పనిచేయలేదు. ప్రధాని మోదీ తాను ఆ నీటినే తాగుతానని ప్రచారంలో స్పష్టం చేశారు. దీంతో కేజీవ్రాల్‌ను ఓటర్లు నమ్మలేదు. హరియాణా సీఎం సైనీ సైతం ఆ నీటిని తాగి చూపించడంతో కేజీవ్రాల్ ఆరోపణలకు హేతుబద్ధత లభించలేదు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ స్థానే ఆమ్‌ఆద్మీపార్టీని తీర్చిదిద్దాలని కేజీవ్రాల్ ఆశించారు. దీంతో 2014 ఎన్నికల్లో ఏకంగా వారణాసిలో భాజపా పీఎం అభ్యర్థి నరేంద్రమోదీపై పోటీచేసి దారుణమైన ఓటమి చెందారు. అనంతరం కొన్నిరాష్ట్రాల్లో లభించిన ఓట్ల శాతంతో ఆమ్‌ఆద్మీని దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా రూపొందించాలని అనుకున్నారు. అయితే ఆందుకు మోడల్‌గా దిల్లీని రూపొందించలేదు. పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్, భాజపా విడిపోవడం కాంగ్రెస్ ప్రభావం తగ్గిపోవడంతో ప్రత్యామ్నాయంగా అక్కడి ఓటర్లు ఆమ్‌ఆద్మీని ఎన్నుకున్నారు. కానీ శాంతి భద్రతల సమస్యతో పాటు మాదక ద్రవ్యాలను అరికట్టకపోవడం...తదితర అంశాలతో దిల్లీలో ఉన్న పంజాబ్‌కు చెందిన ఓటర్లు భాజపాకు ఓట్లు వేశారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం


### బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజీవ్రాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్బంగా అధికారంలోకి రానున్న బిజెపికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

## మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు

### ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు వ్యాఖ్య



ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. '1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995–2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ తలసరి ఆదాయం పెరిగింది. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్ గుజరాత్ అభివృద్ధికి కారణం. కొందరు నాయకులు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి చేస్తున్నారు. కొందరు నేతల వల్ల రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### ఢిల్లీ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపికి ఓటేశారు

## వారికి సెల్యూట్ చేస్తున్నా...

### ప్రధాని మోడీ వెల్లడి




ఢిల్లీ ఓటర్లు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే బిజెపికి పట్టం కట్టారని, ఇక అభివృద్ధి బాధ్యత తమదని ప్రధాని మోడీ అన్నారు. 27 ఏళ్లపాటు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ పాలన చూసిన దిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. అందుకుగానూ ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దిల్లీ ఓటర్లకు సెల్యూట్ అంటూ ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తంచేశారు. భాజపాకు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన సోదరసోదరీమణులకు అభినందనలు తెలియజేశారు. ఇక అభివృద్ధి తమ గ్యారంటీ అన్నారు. 'అభివృద్ధి, సుపరిపాలన విజయం సాధించాయి. ఈ భారీ విజయం కోసం నిర్విరామంగా పనిచేసిన కార్యకర్తల పట్ల గర్వంగా ఉంది. దిల్లీ అభివృద్ధికి, ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి అహర్నిశలు శ్రమిస్తామని హామీ ఇస్తున్నాం. అలాగే భారత్ అభివృద్ధిలో దిల్లీ ముఖ్యపాత్ర పోషించనుంది. ఇక్కడ ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో ముందుకు వెళతాం' అని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. 70 స్థానాలున్న దిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది.

### ఈ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న

## విశ్వాసం మరోసారి రుజువైంది

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ విజయంతో ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందని అన్నారు. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమని జనసేనాని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని తెలిపారు. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని ఢిల్లీ ప్రజలు విశ్వసించారని పవన్ పేర్కొన్నారు. హోంమంత్రి అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధాని శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలకు ప్రజల మెప్పు ఉందని, నేటి విజయానికి అదే కారణమని పవన్ చెప్పారు. మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం అని పేర్కొన్నారు. ఈ గెలుపులో భాగస్వామ్యులైన వారందరికీ జనసేనాని అభినందనలు తెలియజేశారు.

## ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నాం

### :రాహుల్ గాంధీ



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నామని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు, తమ పార్టీకి ఓటు వేసిన ఓటర్లకు రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలిపారు. కాలుష్యం, ద్రవ్యోల్బణం, అవినీతి పైనా... ఢిల్లీ అభివృద్ధి కోసం, ఢిల్లీ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## కంపు కొడుతున్న పట్టించుకోరా...

# అలసత్వం ఎందుకు.?



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 08: కంపు కొడుతున్న పట్టించుకోరా... తరలించాలంటే అలసత్వం ఎందుకు అని పలువురు భక్తులు మహానంది దేవస్థానం ఆలయ అధికారులను ప్రశ్నిస్తున్నారు. క్షేత్రంలోని ప్రధాన కోనేరు వద్ద ఉన్న మండపాల్లో స్త్రీలు పుణ్యా స్నానాల అనంతరం దుస్తులు మార్చుకోవడానికి ఏర్పాట్లు చేశారు. అంతవరకు బాగానే ఉన్నా అక్కడ కొందరు స్త్రీలు మూత్ర విసర్జన చేయడం వల్ల కంపు కొడుతూ దుర్గంధం వెదజల్లుతున్నట్లు భక్తుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. దీనివల్ల కోనేరు చుట్టుపక్కల కొంత ఇబ్బందికర పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. దుస్తులు మార్చుకునే ప్రదేశాన్ని చిన్న కోనేరు పరిసర ప్రాంతాల్లో నికి తరలించాలని పలువురు కోరుతున్నారు. అమ్మవారి ఆలయం సమీపంలోనే మూత్ర విసర్జన జరుగుతుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి మరి ఆలయ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలు




ఆంధ్రప్రగతి ఆళ్లగడ్డ ఫిబ్రవరి 08: ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు భారత మూడవ మాజీ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలను అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలోని పాంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇండియన్ గ్లోబల్ హైస్కూల్లో కరస్పాండెంట్ జి వెంకటేశ్వర్ రెడ్డి ప్రిన్సిపాల్ దస్తగిరి భాషా ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థి బృందంతో కలిసి డాక్టర్ జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాల అర్పించి భారతరత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ కి జై భారత్ మాతాకీ జై జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. మరియు 10వ తరగతి విద్యార్థుల పరీక్షలు మార్చిలో జరగబోవు సందర్భాన్ని పురస్కరించుకొని సరస్వతి పూజ నిర్వహించారు.

## రాష్ట్రపతి శ్రీ జాకీర్ హుస్సేన్ సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 08: ఫిబ్రవరి 08 న మన భారత 3వ రాష్ట్రపతి శ్రీ జాకీర్ హుస్సేన్ జయంతి సందర్బంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో మన భారత 3వ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జయంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## మానవతాదృక్పదంతో పెద్దనాగేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్న గ్రామస్థులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 08:** గత 5రోజుల క్రితం నంద్యాల మండలం వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన పెద్ద నాగేశ్వరరావు అనే వ్యక్తి ఆర్థిక కారణాల వల్ల మృతి చెందడం జరిగింది. తీవ్ర ఇబ్బందులలో ఉన్న కుటుంబానికి స్థానిక గ్రామస్తుడు వైఎస్ఆర్సిపి నాయకుడు వెంకటేశ్వరరెడ్డి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. అయితే మృతుని భార్యకు బంధువులు ఎవ్వరు లేరని చిన్న పిల్లలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు మానవతాదృక్పదంతో ముందుకు వచ్చి తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మనోహర్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ కార్పొరేషన్ ఈడీ.



ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 08: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు బీసీ కార్పొరేషన్ ద్వారా విడుదల కాబోతున్న కార్పొరేషన్ లోన్ ల గురించి చర్చించడం జరిగింది . అర్హులైన వారందరికీ కార్పొరేషన్ ద్వారా లోన్ లను అందివ్వాలని మంత్రి ఫరూక్ ఈడీని ఆదేశించారు.

# గోదాకులం ఆధ్వర్యంలో అష్టావధాన కార్యక్రమం.




ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 08: సుప్రసిద్ధ అవధాని బులుసు అపర్ణచే గోదా గోకులం నందు ఆదివారం మధ్యాహ్నం 3-00 గంటలకు అవధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, ముద్రిక సాహితీ స్రవంతి వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి.భాస్కర్, కార్యక్రమ సమన్వయకర్త తోపుదుర్తి వేంకట్రామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నిషిద్ధాక్షరి -మారేడు రాముడు, సమస్య పూరణం డాక్టర్ తొగట సురేశ్ బాబు, వ్యస్తాక్షరి డాక్టర్ వీపూరి వేంకటేశ్వర్లు, దత్తపతి డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని, ఆసువు గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి, వర్ణన మాదినేని మధుసూదన్, వార గణనం విద్వాన్ మునీశ్వర రావు, అప్రస్తుత ప్రసంగం తోపుదుర్తి వెంకట్రావు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.వి.ఆర్.సాయి గోపాల్ , విశిష్ట అతిథిగా మత్స్యశాఖ కమిషనర్ కుమావత్ రామశంకర్ నాయక్, ఐ.ఎ.ఎస్., ఆత్మీయ అతిథిగా ఇండస్ మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత కె.వి. రాజశేఖర్ పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ జిజ్ఞాసువులు, మాతృభాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడం చాలా సంతోషంగా ఉంది

**-కర్నూల్ నగరంలో అంబరాన్ని అంటిన సంబరాలు. -భారీగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ.**

**-రాబోయే రోజుల్లో సంస్థగతంగా బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.**

**-బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ.**




ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 08: ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడంతో బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం రోజున కర్నూలు జిల్లా కేంద్రం నందు బిజెపి పార్టీ ఆఫీస్ నుండి రాజ్ విహార్ సర్కిల్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఢిల్లీ గడ్డపై బిజెపి జెండా ఎగరవేయడం చాలా సంతోషంగా ఉందని బిజెపి పార్టీ అంటే ప్రజల్లో ఒక బలమైన నమ్మకం ఏర్పడిందని మూడోసారి కూడా మన దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యత చేపట్టి ఈరోజు ఢిల్లీ గడ్డపై బిజెపి జెండా ఎగరవేసిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ కి చెందుతుందని అన్నారు.రాబోయే రోజుల్లో జిల్లాలో కూడా సమస్త గతంగా బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మరియు పార్టీని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధించేందుకు మనమందరం కూడా కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ తెలిపారు.



## శ్రీ సంకల్ప్ లో ఘనంగా ముగిసిన

# స్పెక్టాక్యులర్ లర్ స్పోర్ట్స్ గాలా..!






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08: నంద్యాల పట్టణం లోని బాలాజీ కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాల లో స్పెక్టాక్యులర్ స్పోర్ట్స్ గాలా ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శ్రీ సంకల్ప్ పాఠశాలల అధినేత సుధాకర్ వారి సతీమణి రమ్యా రెడ్డి, ప్రిన్సిపాల్ బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమం లో భాగంగామొదటిగా లెజుమ్స్, డంబుల్స్, నృత్యాలు అందరిని అబ్బురపరిచాయి, సంకల్ప్ లోగో చిహ్నం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది.సంకల్ప్ విద్యార్థులకు నిర్వహించిన క్రీడలలో విజేతలుగా నిలిచిన వారికి ప్రతి విభాగము నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేసారు. వీటిలో బాగాంగా ట్రోఫీలు, పథకాలను, ప్రశంసా పత్రాలను అందించారు.వారి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు తమ బహుమతులను అందుకోవడం గమనార్హం.. పాఠశాల వాతావరణమంతా కరతాల ధ్వనుల మధ్య సందడిగా ఆనందసంబరాలతో ముగిసినది.ఈ ముగింపు కార్యక్రమం లో పాల్గొని తమకు సహకరించిన తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి, శ్రేయోభిలాషులకు పేరుపేరున పాఠశాల యాజమాన్యం వారు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు.




# పి ఆర్ పల్లి గ్రామాన్ని సందర్శించిన బుగ్గన అర్జున్ రెడ్డి



ఆంధ్ర ప్రగతి ప్యాపిలి, ఫిబ్రవరి 8: మండల పరిధిలోని పి ఆర్ పల్లి గ్రామాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్బంగా వైసీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో కాలు ఫ్రాక్చర్ అయిన మాజీ వాలంటీర్ పి. మారుతి ప్రకాశ్ రెడ్డి ని, అలాగే మాజీ డీలర్ పాయసం పూల రంగారెడ్డి ని,అలాగే అనారోగ్యం తో మరణించిన పాయసం పెద్దబాలి రెడ్డి కుటుంబాన్ని, యస్ సి కాలనీ లో అనారోగ్యం తో బాధ పడుతున వైస్సార్సీపీ కార్యకర్త ని పరామర్శించారు.ఈ సందర్బంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు స్థానికులు ఆయన దృష్టి కి తెచ్చారు. వేసవికి ముందే నీటి ఎద్దడి తలెత్తి ఇబ్బందులు పడుతున్నామని మహిళలు వాపోయారు. తరువాత అరటి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు .ఈ కార్యక్రమం లో మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు, వైఎస్సార్ సీపీ నాయకులు మండల కన్వీనర్ పొదొడ్డి కృష్ణమూర్తి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, మెట్టు వేంకటేశ్వర రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి,ప్రేమసాగర్ రెడ్డి, రెడ్డి, బోరెడ్డి రాము, కమతం పుల్లారెడ్డి,శ్యామ్ రెడ్డి, తులసి రెడ్డి, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో జిల్లా స్థాయి పోలీస్ సినర్జీ స్పోర్ట్స్ మీట్ పోటీలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:
నంద్యాల జిల్లాలో నంద్యాల పట్టణంలో నంది బ్యాట్మెంటన్ అకాడమీలో డివిజనల్ లెవెల్ పోలీస్ ఆఫీసర్స్ మరియు పోలీస్ మెన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం అడిషనల్ సూపరిండెడ్ ఆఫ్ పోలీస్ చంద్రబాబుఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా సూపరిండెడ్ ఆఫ్ పోలీస్ ఆదిరాజ్ సింగ్ రాణా పాల్గొని క్రీడలను విజయవంతం చేయడం జరిగింది ఇందులో ఆఫీసర్స్ టీం 6 పాల్గొనగా మరియు పోలీస్ మెన్ 10 పది టీములు పాల్గొన్నాయి ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ మోహన్ రెడ్డి ఇంతియాజ్ ఈశ్వరయ్య సబ్ ఇన్స్పెక్టర్లు నాగార్జున్ రెడ్డి సుబ్బయ్య సివిల్ మరియు %ూ=% కానిస్టేబుల్స్ మరియు ఫిజికల్ డైరెక్టర్లు నాగరాజు గోపి నాయకులు భరత్ రెడ్డి ఓబులేసు మాబు భాష నంది అకాడమీ కోచ్ నాగార్జున పాల్గొన్నారు.

# జిల్లెల్ల శ్రీరాములు నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08: నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన విక్టోరియా రీడింగ్ రూమ్ ఎదురుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు పాల్గొని నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లెల్ల శ్రీరాములు తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాడని వారు ఈరోజు షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు ఇలాగే అంచలంచలుగా ఎదుగుతూ అందరికీ సహాయ పడాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల మహేంద్ర మరియు వారి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గడివేముల హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:
గడివేముల మండలంలో ఉన్నా హాస్టల్ నందు 15 మందికి విద్యార్థులకు పైగా ఫూడ్ పాజన్ అవడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలుట్ల రమణ మాట్లాడుతూ.. స్థానిక గడివేముల మండలంలో ఉన్నటువంటి హాస్టల్లో ఉన్నా విద్యార్థులు గత ఆదివారం రాత్రి హాస్టల్లో విద్యార్థులు ఉడికి,ఉడకని అన్నం తినడం వలన 15 మంది పైగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కానీ ఇంతవరకు ఉన్నత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం, అక్కడ ఉన్న హాస్టల్ వార్డెన్ గాని విద్యార్థులను పట్టించుకోవడం చాలా బాధాకరమైన విషయం ఇప్పటికైనా ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని బహుజన విద్యార్థి సంఘముగా డిమాండ్ చేస్తున్నాం.



# డ్రైవర్లకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమం.

**-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఫిబ్రవరి 8:
అధిరాజ్ సింగ్ రాణా, ఐపీఎస్, ఎస్పీ నంద్యాల సబ్ డివిజన్ ఎస్ డి పి ఓ ఎం. జావళి అల్ఫోన్సా, మార్గదర్శకత్వంలో భారీ వాహనాల డ్రైవర్లకు విజయ డైరీ ఎదురుగా గల లారీ అసోసియేషన్ ఆఫీసు నందు సుమారు 150 మంది
డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్, మరియు పర్మిట్స్ కలిగి ఉండాల్సిన అవసరం పై ప్రత్యేకంగా చర్చించబడింది.డ్రైవర్లకు గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించబడింది, ఎప్పటికైనా ప్రమాదం సంభవించినప్పుడు తక్షణ వైద్యం అందించడం ప్రాణాలను కాపాడుతుందని వివరించబడింది. హిట్-అండ్-రన్ ఘటనలు మరియు మోటార్ వెహికల్స్ చట్ట ఉల్లంఘనలు పై కఠినమైన శిక్షల గురించి వివరించబడింది.
ఈ కార్యక్రమంలో చలాన్ల పెంపు, అలాగే నగరంలో ప్రవేశ మరియు నిష్క్రమణ సమయాల పాటింపు గురించి కూడా చర్చించబడింది, తద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గించవచ్చు. ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లు అనుసరించాల్సిన విధులు, ప్రమాదాన్ని పోలీస్ వారికి తెలియచేయడం మరియు బాధితులకు సహాయపడటం వంటి అంశాలపై దృష్టి సారించారు. ఈ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే కాకుండా చట్టపరమైన సమస్యలను నివారించుకోవచ్చు అని వారికి వివరించడం జరిగినది.

# కత్తి శ్రావణిరెడ్డి ఆరోపణలు అవాస్తవం..!

**-కోర్టు నిర్ణయాలను తాము శిరసావహిస్తామని పేర్కొన్న డా. మధుసూధనరావు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:
ఈ స్థలానికి రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదు అన్ని రాజకీయ పార్టీల నాయకులు స్వర్గధామం స్మశాన వాటిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందించారు..డా. మధుసూదన్ రావు.
శుక్రవారం నంద్యాల పట్టణం సూరజ్ హొటల్ నందు కత్తి శ్రావణిరెడ్డి అనే మహిళ మీడియా సమావేశం నిర్వహించి పట్టణానికి చెందిన ప్రముఖ ఈఎన్టీ వైద్యుడు డా.మధుసూధనరావు తనకు చెందిన స్థలాలన్ని కబ్జాచేశాడని ఆరోపించడం జరిగింది. అలాగే గత ప్రభుత్వంలో ఉన్న రాజకీయనాయకుల అండదండలతో సేవా ముసుగులో కబ్జాలకు పాల్పడుతున్నాడని, బెదిరింపులకు గురిచేస్తున్నాడని కత్తి శ్రావణిరెడ్డి ఆరోపించడం జరిగింది. ఈ మేరకు శనివారం డా. మధుసూధన్రావు మరియు ఆయన కుమారుడు డా. మణిదీప్ కత్తిశ్రావణిరెడ్డి ఆరోపణలు అవాస్తవాలని, ఎటువంటి కబ్జాలకు, దౌర్జన్యాలకు, బెదిరింపులకు గురిచేయలేదని, స్థలవివాధం కోర్టు పరిదిలో ఉందని, ఇప్పటికే జిల్లా కోర్టు డిక్రీ



ఇచ్చిందని, ఏవైనా ఆధారాలు ఉంటే కోర్టుకు సమర్పించవచ్చని, కోర్టు తీర్పును తాను శిరసావహిస్తానని డా.మధుసూధనరావు పేర్కొన్నారు. డా.మధుసూధనరావు మాట్లాడుతూ... గత 34 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలో వైద్యసేవలను అందిస్తున్న తమపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని, రైతునగరం గ్రామంలో 110 సర్వేనెంబర్ 1956వ సంవత్సరం దానవిక్రయం ద్వారా కత్తిపెద్దవీరారెడ్డి మరియు కత్తి చిన్నవీరారెడ్డిలకు చిట్టెపు అంకమ్మ ద్వారా దానవిక్రమం వచ్చిందని డా. మధుసూధనరావు తెలిపారు. అయితే చిట్టెపు అంకమ్మ దత్తపుత్రుడు బాలిరెడ్డికి కత్తిశ్రావణిరెడ్డి అబ్బలకు కోర్టులో వివాధమై 1958వ సంవత్సరంలో జిల్లా కోర్టు డిక్రీ ఇచ్చిందని శ్రావణిరెడ్డి పూర్వీకులకు ఎటువంటి హక్కులేదని స్పష్టంగా కోర్టు తెలిపిందన్నారు. కాబట్టిఆస్థలాన్ని అమ్మడానికి వీలులదన్నారు. అటుతరువాత అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి 2008లో 4ఎకరాల 2 సెంట్లు కొనడం జరిగిందని తెలిపారు. అలాగే రైతు నగరంలో మొత్తం 7ఎకరాల 39 సెంట్లు ఉందన్నారు. కోర్టులో నడుస్తున్న వివాధాన్ని మీడియా ముందుకు వచ్చి తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నంద్యాల ఎమ్మెల్యే మైనారిటీ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి పరుపును కూడా కలిసి స్థల వివాదాన్ని వివరిస్తామన్నారు అలాగే ఆమెపై పరువు నష్టం దావా వేస్తానని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:
ప్రజాసమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజల నుంచి వినతులను స్వీకరించి సానుకూలంగా స్పందించి త్వరితగతిన వాటి పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజలను గాలికివదిలేసి పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. నంద్యాల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి గత పాలకులను కలిసే పరిస్థితే లేకపోవడంతో దళరులను నమ్మి మోసపోయరన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రవ్యాప్తంగా



ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం చేస్తూ సంక్షేమ రాజ్యం నిర్మిస్తూన్నామన్నారు.నంద్యాలలో తానే స్వయంగా ప్రతి శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గ్రీవెన్స్ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా విని అక్కడికక్కడే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ



సందర్భంగా వివిధ సమస్యలకు (పింఛన్లు , ఇంటి స్థలాలు , రేషన్ కార్డులు) లకు సంబంధించిన వినతులను స్వీకరించి వాటిని తానే స్వయంగా నమోదు చేసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# హెూలీ క్రాస్ సెంటినరీ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరుక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:
నంద్యాల పట్టణంలో హెూలీ క్రాస్ సెంటినరీ చర్చి ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మికంగా, ఘనంగా జరిగాయి. ఈ ప్రత్యేక వేడుకకు రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరుక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరవ్వడంతో ఆరు జిల్లాల బిషప్ లు చర్చి పాస్టర్లు క్రిస్టియన్స్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ చర్చి కేవలం గోడలు, ఇటుకల సముదాయం కాదు%ౌ% ఇది విశ్వాసానికి ప్రతీక, ప్రార్థనలకు పవిత్ర ఆలయం, శాంతి స్థూపమని అన్నారు. నంద్యాల క్రిస్టియన్ సోదరులందరూ సంతోషంగా, అభివృద్ధి చెందాలి మీకు ఏ అవసరం వచ్చినా, మీరు ఒంటరి అని అనుకోకండి నేను ఎప్పుడూ మీతోనే ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. క్రిస్టియన్ సోదరుల సమస్యలు నా సమస్యలు%ౌ% మీ సంతోషమే నా సంతోషం! ప్రభుత్వం తరపున క్రిస్టియన్ సోదరుల అభివృద్ధికి ఎల్లప్పుడూ పూర్తి మద్దతు అందిస్తాం. మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాల విషయంలో



క్రైస్తవ సమాజానికి మరింత అండగా ఉండే విధంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ చర్చి కేవలం ప్రార్థనలకు మాత్రమే కాదు, భవిష్యత్తులో క్రిస్టియన్ యువతకు విద్య, ఉపాధి, సంక్షేమం కల్పించే కేంద్రంగా మారేలా మేము తోడుగా ఉంటామని తెలియజేస్తూన్నామని తెలిపారు. ఈ చర్చి నంద్యాల క్రైస్తవ సమాజానికి ఆశాజ్యోతిగా మారుతుందని వ్యాఖ్యానించారు . ఈ ప్రత్యేక సందర్భంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, దైవ సేవలు నిర్వహించగా, సంగీతం, ప్రార్థనలు ఆ ప్రాంతాన్ని భక్తిమయంగా మార్చాయి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్



, 33 వ వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్, జార్జ్ , శరత్ , ప్రేమానంద్, 15వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ , టిడిపి నాయకులు ప్రభాకర్, విజయానంద్ , కుంద ప్రసాద్, నూనెపల్లి తిమ్మయ్య, చర్చి సెక్రెటరీ ప్రభుదాస్, చర్చి ట్రెజరర్ స్టీఫెన్, కమిటీ సభ్యులు వడ్డే సురేష్ పాల్ మరియు సంఘ పెద్దలు పాస్టర్ జోసఫ్ రెవరెండ్ బిషప్ లు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహాకుంభమేళాకు వెళ్లే నంద్యాల జిల్లా ప్రజలకు ప్రత్యేక రైళ్లు.

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి 08:
మహా కుంభమేళాకు వెళ్ళే నంద్యాల జిల్లా భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని, నంద్యాల జిల్లా లోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా మహా కుంభ మేళా కోసం వెళ్ళే భక్తులకు స్పెషల్ రైలు సౌకర్యం దక్షిణ మధ్య రైల్వే కల్పించిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. ట్రెయిన్ నెంబర్ 07117/07118 తిరుపతి - దానపూర్ - తిరుపతి రైలు నంద్యాల జిల్లా లోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి 15-02-25(శనివారం) 6:30 కు బయలుదేరి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ కి 16-02-24 ఆదివారం రోజు సాయంత్రం 5:30 గంటలకు



చేరుకుంటుందని, తదనంతరం మళ్ళీ తిరుగుప్రయానంలో 17-02-25 (సోమవారం) రాత్రి 8:30 గంటలకు ప్రయాగరాజ్ లో బయలు దేరి డోన్ జంక్షన్ కి 19-01-25(బుధవారం) ఉదయం 5:45 గంటలకు చేరుకుంటుందని, ఈ రైలు కర్నూలు,కాచిగూడ,నాగపూర్ మార్గంలో ప్రయాగరాజ్ కు వెళ్తుందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. ఇదే రైలు కర్నూలు మీదుగా వెళుందని కాబట్టి నంద్యాల వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణం చెయ్యవచ్చుననీ ఆమె తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి మహాకుంభ మేళాకు వెళ్లే భక్తులు ఈ రైలును ఉపయోగించుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# ఒకే ఒక్క లక్కీ చాన్స్...ఏపీ బీజేపీ నేతల ఆశలు!

అమరావతి,ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :
ఏపీ బీజేపీ నేతలు పదవుల కోసం చాలా విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎందుకంటే ఏపీలో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం ఉంది. నాలుగేళ్ళకు పైగా అధికారం చేతిలో ఉంది. దాంతో పదవులు ఇపుడు కాకపోతే మరెప్పుడు అన్నట్లుగా కమలనాధులు చాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు.నామినేటెడ్ పదవుల విషయంలోనూ తక్కువ వచ్చాయన్న ఆవేదన ఉంది. ఇపుడు ఎమ్మెల్సీ పదవుల విషయంలో బీజేపీ నేతలు సరికొత్త ఆశలు పెంచుకుంటున్నారు అని తెలుస్తోంది. ఈ మార్చిలో నాలుగు ఎమ్మెల్సీ పదవులు ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అవబోతున్నాయి. అందులో కచ్చితంగా ఒకటి అయితే బీజేపీకి ఇస్తారని అంటున్నారు.





గతంలోనూ బీజేపీకి ఒక ఎమ్మెల్సీ పదవిని 2014 నుంచి 2019 మధ్యలో టీడీపీ అధికారంలో ఉన్నపుడు ఇచ్చింది. అలా సోము వీర్రాజు ఆరేళ్ళ పాటు ఎమ్మెల్సీగా పనిచేశారు ఈసారి కూడా ఒకరికి చాన్స్ దక్కే సూచనలు మెండుగా ఉన్నాయట. ఈ ఒకే ఒక్క సీటు కోసం పోటీ మాత్రం టాప్ లోనే ఉందని అంటున్నారు.

ప్రాంతాల వారీగా సామాజిక వర్గాల వారీగా సీనియర్లు జూనియర్లు కూడా ఈ పదవి కోసం ప్రయత్నాలు తమ వంతుగా చేస్తున్నారు అని అంటున్నారు. పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నామని తమకు పదవి దక్కదా అని కేంద్ర స్థాయి పెద్దల వద్దకే వెళ్ళి కొందరు ప్రయత్నాలు చేసుకుంటున్నారుట. ఇక బలమైన సామాజిక వర్గాలకు పదవి ఇస్తే రాజకీయంగా మేలు జరుగుతుందని అధినాయకత్వం చూస్తోంది అని టాక్.అంతే కాదు పార్టీ కోసం పనిచేసిన వారికి విధేయులకు మరీ ముఖ్యంగా కొత్త వారికి పదవులు ఇస్తే మేలు అన్న తీరున ఆలోచిస్తోంది అని అంటున్నారు. గతంలో ఒకసారి పదవులు పొందిన వారిని పక్కన పెట్టాలని కూడా చూస్తున్నారుట.అయితే సీనియర్లు మాత్రం పట్టు విడవకుండా ప్రయంత్నాలు చేసుకుంటున్నారని అంటున్నారు. ఎమ్మెల్సీ పదవిని దక్కించుకుంటే లక్ కలసి వస్తే ఏకంగా కేబినెట్ బెర్త్ ని కూడా దక్కించుకోవచ్చు అన్న ఆశలు కూడా ఉన్నాయని అంటున్నారు. ఏపీ కేబినెట్ లో బీజేపీకి ఒక మంత్రి పదవే దక్కింది. దాంతో ఎండవ బెర్త్ కోసం ప్రయత్నాలు అయితే చేస్తున్నారు. అందుకే ఎమ్మెల్సీగా ఉంటే మినిస్టర్ రేసులోనూ దూసుకుపోవచ్చు అని కొంతమంది ఆశావహులు చూస్తున్నారుట.

ఇవన్నీ పక్కన పెడితే ఈసారి బీసీల నుంచి ఎమ్మెల్సీని ఎంపిక చేయాలని పార్టీ చూస్తోంది అని అంటున్నారు. దాంతో ఆ సామాజిక వర్గం నుంచి కూడా పోటీ ఎక్కువగా ఉందని అంటున్నారు. ఏది ఏమైనా బీజేపీకి ఇచ్చేది ఒకే ఒక్క ఎమ్మెల్సీ అయితే దాని కోసం ఎంతో మంది పోటీ పడడం జరుగుతోందని అంటున్నారు. అయితే హై కమాండ్ మాటే ఫైనల్. కాబట్టి పార్టీ పెద్దల ఆలోచనలు ఎలా ఉన్నాయో ఎవరికి ఆ లక్కీ చాన్స్ దక్కుతుందో చూడాల్సిందే అంటున్నారు.

## కొడుకు పెళ్లి సందర్భంగా రూ.10 వేల కోట్లు విరాళం ఇచ్చిన అదానీ

**న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :
ప్రముఖ పారిశ్రామికవేత్త, బిలియనీర్ గౌతమ్ అదానీ కుమారుడు జీత్ అదానీ (శుక్రవారం) వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. దివా జైమిన్ షాను ఆయన పెళ్లి చేసుకున్నారు. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతిగ్రామ్ టౌన్‌షిప్‌లోని బెల్వెడెరే క్లబ్ ఈ పెళ్లి వేడుకకు వేదికగా నిలిచింది. కేవలం అత్యంత సన్నిహితుల మధ్య నిరాడంబరంగా ఈ వివాహ వేడుక జరిగింది. కాగా, గత నెలలో మహా కుంభమేళాకు వచ్చిన సమయంలో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ తన కుమారుడి వివాహం సాంప్రదాయ పద్ధతిలో చాలా సింపుల్‌గా జరుగుతుందని అన్నారు. అన్నట్టుగానే తన కుమారుడి వివాహాన్ని ఎలాంటి ఆర్భాటాలకు పోకుండా సాదాసీదాగా జరిపించారు. అంతేగాక రూ. 10వేల కోట్లు విరాళంగా ఇచ్చారు. ఈ వివాహ నగదు బహుమతిని వివిధ సామాజిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అందులోనూ ఎక్కువ భాగం ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధిలో భారీ మౌలిక సదుపాయాల కార్యక్రమాలకు నిధులు సమకూర్చడానికి ఉపయోగించనున్నారని సమాచారం. ఇదిలాఉంటే... పెళ్లికి రెండు రోజుల ముందు గౌతమ్ అదానీ 'మంగళ సేవ' అనే కార్యక్రమాన్ని ప్రకటించారు. దీని ద్వారా ప్రతి ఏడాది 500 మంది దివ్యాంగ మహిళల వివాహానికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు విరాళంగా ఇస్తామని తెలిపారు. ఈ మేరకు జీత్, దివా జంట ప్రతిజ్ఞ చేసినట్లు గౌతమ్ అదానీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. ఈ 'మంగళ సేవ' తనకు అపారమైన సంతృప్తిని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ పవిత్ర ప్రయత్నం ద్వారా అనేక మంది వికలాంగులైన ఆడబిడ్డలు, వారి కుటుంబాల జీవితాలు ఆనందం, శాంతి, గౌరవంతో ముందుకు సాగుతాయని గౌతమ్ అదానీ ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా, ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడానికి జీత్ అదానీ బుధవారం నాడు తన నివాసంలో 21 మంది నూతన వధూవరును (వికలాంగ మహిళలు, వారి భర్తలను) కలిసినట్లు గౌతమ్ అదానీ తెలిపారు.



## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు..! : తెలంగాణ బిజెపి ఆసక్తికర ట్వీట్

హైదరాబాద్:ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :
ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు ఇచ్చారని తెలంగాణ బిజెపి వ్యంగ్యాస్త్రాలు సంధించింది. తెలంగాణ బిజెపి తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా ఈ సెటైరికల్ ట్వీట్ చేసింది. గత రాష్ట్ర ఎన్నికల సమయంలో రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గాడిద గుడ్డు ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడిద గుడ్డును నెత్తిన పెట్టుకోని ప్రచారంలో పాల్గొన్న ఫోటోను విస్తృత ప్రచారం చేశారు.ఇప్పుడు అదే ఫోటోను బీజేపీ ఉపయోగించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ టి బిజెపి ట్వీట్ వేసింది. చేయి సింబల్ సైతం గుండు సున్నా చూపిస్తున్న విధంగా వీడియోలో కన్పిస్తోంది. ఈ ట్వీట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు 2025 సందర్భంగా బాలక్బుద్ధి, గుంపుమేస్త్రి కోసం ప్రత్యేక పాట అంటూ ఆ వీడియోను బిజెపి షేర్ చేసింది



## 'వేవ్స్ 2025'లో తనను భాగం చేసినందుకు.. ప్రధాని మోదీకి మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా కృతజ్ఞతలు

హైదరాబాద్:ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :
వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)లో తనను కూడా భాగం చేసినందుకు మెగాస్టార్ చిరంజీవి ప్రధాని మోదీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అడ్వైజరీ బోర్డులో భాగం కావడం ఆనందంగా ఉందని చిరంజీవి పేర్కొన్నారు. ఈ మేరకు చిరంజీవి తన 'ఎక్స్' వేదికగా ఓ స్పెషల్ పోస్టు పెట్టారు. తనకు దక్కిన అరుదైన గౌరవానికి ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు తెలిపారు.
"గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఈ గౌరవానికి ధన్యవాదాలు. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ అడ్వైజరీ బోర్డులో భాగం కావడం, ఇతర సభ్యులతో కలిసి నా అభిప్రాయాలను పంచుకోవడం నిజంగా ఒక అదృష్టం. ప్రధాని మోడీ ఆలోచనలు భారతదేశాన్ని ముందుకు నడిపిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. వేవ్స్ ఇండియా తాలూకు 'సాఫ్ట్ పవర్'ను ప్రపంచానికి అర్థం అయ్యేలా చేస్తుంది' అని చిరంజీవి ఆ ట్వీట్ పేర్కొన్నారు.





**భారత్‌లో తొలిసారి 'వేవ్స్ సమ్మిట్ 2025'**
వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్) 2025ను తొలిసారిగా భారత్‌లో ఈ ఏడాది చివరలో నిర్వహించాలని కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించిన వేవ్స్‌పై సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో భాగంగా ఈ నెల 7 శుక్రవారం నాడు సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలతో ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ వారి సలహాలు, సూచనలు స్వీకరించారు.ఈ సమావేశంలో మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జున, బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్, సూపర్ స్టార్ రజనీకాంత్, బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్‌ఖాన్, స్టార్ హీరో అక్షయ్ కుమార్, అనుపమ్ ఖేర్, అలనాటి నటి హేమమాలిని, హీరోయిన్ దీపిక పదుకొనే, ముకేశ్ అంబానీ, ఆనంద్ మహీంద్రా తదితరులు పాల్గొన్నారు. ఇంకా పారిశ్రామిక దిగ్గజ సంస్థలు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీతో పాటు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా వంటి వ్యాపారవేత్తలు సైతం పాల్గొన్నారు. సమ్మిట్ కోసం వీరందరి సలహాలు, సూచనలు ఈ సందర్భంగా ప్రధాని తీసుకున్నారు.

## కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి మరీ తంతారు

### అసమర్థ పాలనతోనే వారికి ఈ దుస్థితి : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,:సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, ఒకవేళ వెళితే మాత్రం వెంటపడి మరీ తంతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం తెలంగాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుకవద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్లను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతారని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉందని తెలిపారు. కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.



## సెలవుపై యూఎస్ఎయిడీ ఉద్యోగులు.. ట్రంప్ ఉత్తర్వులకు బ్రేక్

వాషింగ్టన్ : అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యుఎస్ఎఐడి) లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన ఆదేశాలకు తాజాగా బ్రేక్ పడింది. అమెరికా లోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయంతో విదేశాల్లోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక, ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకు ముందు యూఎస్ఏఐడీని మూసివేయాలి అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు.



యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని, ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ యూఎస్ఏఐడీ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకు , నిధులు సమకూర్చడానికి యూఎస్ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.

## కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా రక్షించాలని మంత్రికి వేడుకోలు

అమరావతి,ఫిబ్రవరి 8,ఆంధ్ర ప్రగతి :
ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్‌కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని





తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్‌కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది. స్వస్థలానికి సురక్షితంగా తీసుకురావాలని వీడియోలో వేడుకుంది. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధితులు ఎడారిలో తమ కష్టాలను వివరిస్తూ రక్షించాలని వేడుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.




# సచిన్ రికార్డ్‌పై రోహిత్ గురి

టీమ్ఇండియా కెప్టెన్ మరో అరుదైన రికార్డ్?కు చేరువయ్యాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతున్న రోహిత్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ రికార్డ్ బ్రేక్ చేసే అవకాశం ఉంది. అతడు మరో 50 పరుగులు చేస్తే, అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారత ఓపెనర్‌గా నిలుస్తాడు. ఇప్పటివరకు రోహిత్ శర్మ 342 మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 45.22 సగటుతో 15,285 పరుగులు చేశాడు. కాగా, ఈ లిస్ట్‌లో వీరేంద్ర సెహ్వాగ్ (16,119 పరుగులు) టాప్‌లో ఉన్నాడు. సచిన్ (15,335 రన్స్) రెండో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్‌తో మిగిలిన రెండు వన్డేల్లో రోహిత్ 50 రన్స్ చేస్తే సచిన్‌ను అధిగమిస్తాడు. ఓవరాల్‌గా ఈ జాబితాలో శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (19,298 పరుగులు) అగ్రస్థానంలో ఉన్నాడు.

# ముంబై ఓపెన్ సెమీస్ చేరిన మాయ

## క్వార్టర్ ఫైనల్లో యమగూచిపై విజయం

భారత టెన్నిస్ లో 15 ఏళ్ల టీనేజర్ యాయ రాజేశ్వరన్ ప్రకంపనలు సృష్టిస్తోంది. 15 ఏళ్ల వయసులో తొలి డబ్ల్యూటీఏ పాయింట్ సాధించిన్న పిన్న వయస్కురాలిగా నిలిచింది. ముంబై ఓపెన్ సెమీస్ కు చేరుకోవడం ద్వారా తను ఈ ఘనత సాధించింది. గతంలో హైదరాబాదీ సానియా మీర్జా టెన్నిస్ లో భారత్ తరపున ఎన్ని ప్రకంపనను రేపిందో తెలిసిన సంగతే. తాజాగా మాయలో అలాంటి పొటెన్షియల్ ఉందని నిపుణుల వాదాన తాజగా జరిగి ముంబై ఓపెన్ లో సెమీస్ చేరి సత్తా చాటింది. క్వార్టర్ ఫైనల్లో మయా 6-3, 3-6, 6-0తో ప్రపంచ నె. 285, జపాన్ కు చెందిన మీ యమగూచిని ఓడించింది. మూడు సెట్ల పాటు జరిగిన ఈ మ్యాచ్ లో మయా కీలకదశలో సత్తా చాటింది. తొలి సెట్ లో సర్వీస్ బ్రేక్ చేసి సునాయాసంగా గెలుచుకున్న మాయ, రెండో సెట్లో మాత్రం తడబడి ప్రత్యర్థికి సెట్ సమర్పించుకుంది. ఇక నిర్ణయాత్మక మూడో సెట్లో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా రెండు బ్రేక్ పాయింట్లు సాధఇంచి సత్తా చాటింది. పదునైన షాట్లు, నెట్ దగ్గరికి వచ్చి పాయింట్లు సాధించి తను విజయం సాధించింది. ఈ టోర్నీలో వైల్డ్ కార్డు ఎంట్రీగా బరిలోకి దిగిన మయా.. పలు సంచనల ప్రదర్శనలు నమోదు చేసింది. తొలి రౌండ్ లోనే ప్రపంచ 225, బెలారస్ కు చెందిన ఇరీనా షిమనోవిచ్ ను 6-4, 6-1తో వరుస సెట్లలో సునాయసంగా ఓడించి సంచలనం రేకెత్తించింది. ప్రి క్వార్టర్స్ లో ఎంతో మెరుగైన ప్రపంచ నెంబర్ 264, ఇటలీకి చెందిని నికోల్ ఫొస్సాను కంగుతినిపించింది.



# ఈ నెల 19 నుంచి పాక్, దుబాయ్ వేదికలలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం




ఈ నెల 19 నుంచి పాకిస్థాన్, దుబాయ్ వేదికలలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఇక ఈ టోర్నీ నిర్వహణకు దాయాది దేశం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇందులో భాగంగా ఇటీవల గడాఫీ స్టేడియాన్ని సిద్ధం చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అదే స్టేడియంలో శుక్రవారం నాడు తమ జట్టు కొత్త జెర్సీ లాంచ్ ఈవెంట్‌ను కూడా నిర్వహించింది. స్టేడియంలో గ్రాండ్ గా ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా పాక్ కొత్త కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్‌తో పాటు ఇతర క్రికెటర్లందరూ కొత్త జెర్సీ ధరించి స్టేడియంలో రచ్చ చేశారు. పాక్ క్రికెటర్లు మొదట జెర్సీ పైన స్వెట్టర్లు వేసుకొని స్టేడియంలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఆ స్వెట్టర్లను విప్పేసి, జెర్సీని రివిల్ చేశారు. ఇక ఈ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన ఆ జట్టు అభిమానులు కొత్త జెర్సీలో తమ అభిమాన ప్లేయర్లను చూసి కేరింతలు, చప్పట్లు కొడుతూ ఎంజాయ్ చేశారు. ఈ ఈవెంట్ తాలూకు వీడియోను పీసీబీ తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేసింది.

# రెండో వన్డేలో పంత్‌కు చోటు లభించేనా?

ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్? ట్రోఫీకి సన్నాహకంగా టీమ్ఇండియా ప్రస్తుతం వన్డే సిరీస్‌ను ఆడుతోంది. ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న ఈ పోరులో ఇప్పటికే ఒక గేమ్ నెగ్గి మంచి జోష్‌లో ఉంది. ఇక ఆదివారం రెండో మ్యాచ్ జరగనుంది. అయితే తొలి వన్డేలో వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను తుది జట్టులోకి తీసుకున్న మేనేజ్‌మెంట్, రిషభ్ పంత్‌ను బెంచ్‌కు పరిమితం చేసింది. అంతే కాకుండా కేఎల్‌ను కాదని అక్షర్ పటేల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపించింది. ఇక ఆ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీ సాధించి ఆకట్టుకున్నాడు. అయితే కేఎల్‌ను కాకుండా అక్షర్‌ను ముందుకు పంపించడం వెనక రీజన్ ఏంటా అంటూ క్రీడాభిమానులు సతమతమవుతున్నారు. కుడి-ఎడమ కాంబినేషన్ కోసమే వాళ్లు ఇలా చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇంగ్లాండ్‌తో మిగతా వన్డేల్లోనూ, అలాగే రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా పంత్‌కు తుది జట్టులో అవకాశాలు రావడం కష్టమేనంటూ క్రికెట్ వర్గాల మాట. మరోవైపు మిడిలార్డర్‌లో పంత్ ఉంటే ప్రత్యర్థులు కాస్త భయపడతారని, జట్టును గెలిపించే ఇన్నింగ్స్ ఆడటం తన స్పెషాలిటీ అని మరికొందరు కొనియాడారు. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలోఉంచుకొని ఇంగ్లాండ్‌తో తొలి వన్డే మ్యాచ్‌కు ముందు రిషభ్ పంత్‌ను జట్టులోకి తీసుకోవాలని సూచించాను. టాప్ -7 బ్యాటర్లలో కచ్చితంగా ఎడమ చేతివాటం ప్లేయర్లు ఉండాలి. ఈ తొలి వన్డే తర్వాత నాకు అక్షర్‌ను ఎంచుకోవడం బెస్ట్ ఆప్షన్‌గా అనిపిస్తోంది. టెస్టుల్లోనూ అతడు ఎంతో అద్భుతమైన ఆటతీరును కనబరిచాడు.



# దేశంలో కొండెక్కుతున్న బంగారం ధరలు



బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి.కొండెక్కుతున్న ధరలతో ఊహకు అందనంత వేగంగా సరికొత్త రికార్డులకు చేరుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతోపాటు.. పెళ్లిళ్ల సీజన్ మొదలు కావడంతో బంగారం ధర శర వేగంతో దూసుకుపోతోంది. ధరలు ఎప్పటికప్పుడు రికార్డు స్థాయికి చేరుతున్నప్పటికీ.. బంగారం కొనుగోలు విషయంలో జనాలు ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. ఇటీవల రూ. 86 వేల పైకి చేరిన బంగారం ధర ఆ తర్వాత కూడా స్థిరంగా పెరుగుతూనే ఉంది. తాజాగా రూ. 87 వేలు దాటింది.తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.87,400 వేలు ఉండగా.. 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.80 వేలుగా నమోదైంది. వెండి ధర ఐదు రోజుల తరువాత పెరిగింది. ఇవాళ కిలో వెండి రూ. 97,302 వద్ద కొనసాగుతోంది.

పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం.

## కొనుగోలు దారుల ఆందోళన..

బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. అంతేకాదు బంగారం ధర బడ్జెట్ అనంతరం మరింత భారీగా పెరిగింది. ప్రస్తుతం బంగారం ధర చరిత్రలో మొదటిసారిగా రూ. 87 వేలు దాటింది. ధరల పెరుగుదల ఇలానే కంటిన్యూ అయితే.. అతి త్వరలోనే లక్ష రూపాయలు దాటడం ఖాయంగా కనిపిస్తోందని నిపుణులు అంచనా .

# జెప్టోతో స్కోడా జట్టు

## టెస్ట్ డ్రైవ్‌కు 10 నిమిషాల్లోనే కైలాక్ కారు

స్కోడా కంపెనీ ఇటీవల మార్కెట్లో విడుదల చేసిన కైలాక్ కారు టెస్ట్ డ్రైవ్ కోసం జెప్టోతో భాగస్వా మ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం కింద జెప్టో కంపెనీ ఆసక్తి చూపిన కస్టమర్ల ఇంటి ముంగిటికి 10 నిమిషాల వ్యవధిలోనే కారును టెస్ట్‌డ్రైవ్‌కు తెస్తుంది. ఆసక్తి గల కస్టమర్ల కోసం జెప్టో తమ యాప్‌పై "10 నిమిషాల్లో టెస్ట్ డ్రైవ్" అనే ఒక టాబ్ ఏర్పాటు చేస్తుంది. చాలా మంది కస్టమర్లు 10 నిమిషాల్లోనే కారు డెలివరీ అని పొరపాటు పడుతున్నారని, ఇది కేవలం టెస్ట్‌డ్రైవ్ కోసమేనని జెప్టో సీఈఓ ఆదిత్ పలీచా స్పష్టం చేశారు.



# ఉద్యోగుల్ని బలవంతంగా తొలగిస్తున్నారంటూ వార్తలు..

# వివరణ ఇచ్చిన ఇన్ఫోసిస్!

ఇన్ఫోసిస్ మైసూరు క్యాంపస్‌లో 700 మంది ఉద్యోగుల్ని బలవంతంగా తొలగించారంటూ జాతీయ మీడియాలో వచ్చిన వార్తలపై సంస్థ తాజాగా స్పందించింది. తాము నిర్వహించే పనితీరు ముదింపులో ఉత్తీర్ణులయ్యే ఫ్రెషర్లనే సంస్థలో కొనసాగిస్తామని స్పష్టం చేసింది. తాము అనుసరించే పనితీరు ముదింపు ప్రక్రియ కొత్తదేమీ కాదని, సంస్థలో రెండు దశాబ్దాలుగా అమల్లో ఉందని పేర్కొంది. మైసూరు క్యాంపస్‌లో ఫ్రెషర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ఆ తరువాత వారి పనితీరుపై జరిగే అంతర్గత ముదింపులో ఉత్తీర్ణులైతేనే సంస్థలో కొనసాగుతారని పేర్కొంది "ఉద్యోగుల ఎంపిక ప్రక్రియలో మేము కచ్చితమైన ప్రమాణాలు పాటిస్తాము. ఫ్రెషర్ల విస్తృత ప్రాథమిక శిక్షణ అనంతరం వార పనితీరుపై అంతర్గత ముదింపు జరుగుతుంది. దీన్ని పాసయ్యేందుకు ప్రతి ఫ్రెషర్‌కు మూడు అవకాశాలు ఉంటాయి. ఆ తరువాత కూడా ఉత్తీర్ణత సాధించలేని వారు సంస్థలో కొనసాగజాలరు. ఈ విషయాన్ని కాంట్రాక్ట్‌లో కూడా పేర్కొన్నాము. మా క్లైంట్స్ కోసం నిపుణులైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చేయడమే ఈ ప్రక్రియ లక్ష్యం" అని ఇన్ఫోసిస్ వివరణ ఇచ్చింది.



జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఉద్యోగులను బృందాలుగా పిలిపించి తొలగింపు విషయాన్ని పేర్కొన్నారు. ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేసేందుకు బౌన్సర్లను కూడా ఏర్పాటు చేశారని నేసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనెట్ (ఎన్ఐటీఈఎస్) అనే సంస్థ జాతీయ మీడియాకు వెల్లడించింది. పరస్పర అంగీకారంతో సంస్థను వీడుతున్నట్టు లేఖలపై సంతకాలు చేయాలని వారిని బలవంతం చేసినట్టు పేర్కొంది. సెవరెన్స్ ప్యాకేజీలేమీ లేకుండా సాయంత్రానికల్లా క్యాంపస్ వీడాలని పేర్కొన్నట్టు ఎన్ఐటీఈఎస్ అధ్యక్షుడు హర్‌ప్రీత్ సింగ్ సలూజా పేర్కొన్నారు. ఎన్ఐటీఈఎస్ సంస్థ ఇన్ఫోసిస్‌పై కార్మిక శాఖలో ఫిర్యాదు చేసేందుకు కూడా సిద్ధమైనట్టు సమాచారం.

# 'స్పార్క్ క్యాట్' తో స్మార్ట్ ఫోన్ యూజర్లు బహుపరాక్




స్మార్ట్ ఫోన్ యూజర్లకు మరో ముప్పు వచ్చి పడిందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్తగా స్పార్క్ క్యాట్ అనే వైరస్ స్మార్ట్ ఫోన్లలోకి చొరబడి వ్యక్తిగత సమాచారాన్ని కాజేస్తోందని, తద్వారా తీవ్ర నష్టం కలుగజేస్తోందని అంటున్నారు. ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ 'కాస్పర్ స్కై' చెబుతున్న వివరాల ప్రకారం... ఈ స్పార్క్ క్యాట్ వైరస్ మాల్వేర్ రకానికి చెందినది. ఇప్పటికే దీన్ని 28 యాప్ లలో గుర్తించారు. వీటిలో 10 ఆండ్రాయిడ్ యాప్ లు కాగా, మిగిలిన 8 ఐఓఎస్ యాప్ లు. ఈ స్పార్క్ క్యాట్ వైరస్ ఫోన్లలోని స్టోరేజిలోకి వెళ్లి స్క్రీన్ షాట్లను, ఇతర ఇమేజ్ లను స్కాన్ చేయడం ద్వారా డేటా తస్కరిస్తుంది. ముఖ్యంగా, ఫోన్లలోని క్రిప్టో కరెన్సీ వివరాల గురించి శోధిస్తుంది. ఇది ఎంత తెలివైనది అంటే... అనేక ప్రపంచ భాషలను చదవగలుగుతుంది. ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ (ఓసీఆర్) టెక్నాలజీ ఉపయోగించి ఇమేజ్ లలో ఉన్న టెక్ట్స్ ను సంగ్రహిస్తుంది. ఆ వివరాలను హ్యాకర్లకు చేరవేస్తుంది. అందుకే, ఇటీవలే ఏవైనా అనుమానాస్పద థర్డ్ పార్టీ యాప్ లను ఫోన్లలో ఇన్ స్టాల్ చేసుకుని ఉంటే, వాటిని తొలగించాలని నిపుణులు చెబుతున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక






# అభిమానుల వల్లే ఆ వ్యాధి బారినపడ్డాను

## : హీరో సిద్ధార్థ్

తమిళ హీరో సిద్ధార్థ్ ఒకప్పుడు లవర్ బాయ్ గా మంచి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను బాగానే అలరించారు. కానీ, ఆ తర్వాత ఉన్నట్టుండి ఒక్కసారిగా డౌన్ అయ్యారు. ఆ మధ్యలో ఆయన చేసిన చిత్రాలు వరుసగా పరాజయం పాలవడం దీనికి ఒక కారణం అని చెప్పొచ్చు. దాంతో ఒక హిట్ కోసం పరితపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ, ఆ హిట్ మాత్రం అతనికి అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఆ తర్వాత హీరోగా కాకుండా కొన్ని సినిమాల్లో గెస్ట్ రోల్స్ లో కూడా కనిపించారు. సిద్ధార్థ్ పలు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి వార్తల్లో నిలిచారు. ఇప్పుడు తన ఫ్యాన్స్‌కు ఓ షాకింగ్ న్యూస్ చెప్పారు. తాను అరుదైన వ్యాధితో బాధపడిన్నట్లు, దానికి కారణం అభిమానులేనని బాంబ్ పేల్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ విషయాన్ని బయటపెట్టారు. “నేను ఒక అరుదైన వ్యాధితో బాధపడుతున్నా. ఆ వ్యాధి నాకు అభిమానుల వల్లే వచ్చింది. చాలా మంది హీరోలు సినీ పరిశ్రమలో స్టార్‌డమ్ కోసం పాకులాడుతూ ఉంటారు. నేను అదే చేశాను. కానీ, స్టార్‌డమ్ వచ్చాక నేను నా ఫ్యాన్స్ కారణంగా అరుదైన వ్యాధి బారినపడ్డాను. దాంతో స్టార్‌డమ్ వచ్చాక ఎంజాయ్ చేయాల్సిన టైమ్ లో చాలా ఇబ్బందులు పడ్డాను. చాలా మంది అభిమానులు నన్ను ఫాలో చేసి నాతో మాట్లాడటానికి ఆసక్తి కనబరిచేవారు. కానీ, నాకు వారితో మాట్లాడాలంటే భయమేసేది. చాలా టెన్షన్ పడేవాడిని. అలా ఎందుకు జరుగుతుందని ఒకసారి ఓ వైద్యుడిని కలిశాను. ఆ సమయంలో నేను పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజాస్టర్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది. ఆ వ్యాధి నుంచి కోలుకోవడానికి నాకు ఏకంగా ఏడెనిమిదేళ్లు పట్టింది” అని సిద్ధార్థ్ చెప్పుకొచ్చారు. ఇక ఆయన మాటలు విన్న ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇలాంటి వ్యాధి కూడా ఉంటుందా? అని ఆశ్చర్యపోతున్నారు.

# అనన్య పాండే యువరాణి వైబ్స్!



అందానికి అందం, ప్రతిభతో మైమరిపిస్తున్న బ్యూటీ అనన్య పాండే. లైగర్ చిత్రంతో ఆశించిన విజయాన్ని సాధించకపోయినా, ఆ తర్వాత సీఆర్‌టిఎల్, కాల్ మీ బే వెబ్ సిరీస్ లలో నటిగా నిరూపించింది. అనన్య ఎనర్జీ, వైవిధ్యమైన నట ప్రదర్శనకు యువతరం ఫిదా అయ్యారు.మరోవైపు అనన్య నిరంతర ఫోటోషూట్లు యూత్ ని టీజ్ చేస్తూనే ఉన్నాయి. తాజాగా అనన్య షేర్ చేసిన ఇన్ స్టా ఫోటోషూట్ వెబ్ లో వైరల్ గా దూసుకెళుతోంది. అందమైన క్రిస్టల్స్ తో డిజైన్ చేసిన స్పెషల్ డిజైనర్ బ్లౌజ్, డిజైనర్ శారీలో అనన్య ఫోటోషూట్ అగ్గి రాజేస్తోంది. ఎంపిక చేసుకున్న దుస్తులకు తగ్గట్టే మెడలో భారీ క్రిస్టలైన్ నెక్లెస్ ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. పింక్ చీరకు కాంబినేషన్ గా తలలో తురిమిన పింక్ ఫ్లవర్స్ అంతే ఆకర్షణను పెంచాయి. అనన్య లుక్ చూడగానే యువరాణి వైబ్స్ అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. ట్రెడిషనల్ గా కనిపిస్తూనే హాట్ కంటెంట్ ని ప్రెజెంట్ చేయడంలో అనన్య తర్వాతే అని పొగిడేస్తున్నారు.ప్రస్తుతం ఈ అద్భుతమైన ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. అనన్య పై ఫోటోషూట్ల పరంగా ప్రయోగాలకు యువతరం ఫిదా అయిపోతోంది. ఓవరాల్ గా అనన్య లుక్ కి మంచి మార్కులే పడ్డాయి.. ఈ కొత్త రూపంపై ఒక రేంజులో కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.





# సూర్య ‘రెట్రో’ తెలుగు టీజర్ రిలీజ్..

## విడుదల తేదీ కూడా కన్ఫర్మ్!

తమిళ నటుడు సూర్య, దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు కాంబినేషన్ లో వస్తున్న తాజా చిత్రం రెట్రో. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని ప్రకటించిన మేకర్స్... తెలుగు టీజర్‌ను కూడా విడుదల చేశారు. వేసవి కానుకగా మే 1న ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కినట్లు టీజర్ చూస్తే తెలుస్తోంది. మరోసారి సూర్య తన నటనతో ఆకట్టుకున్నారు. అలాగే హీరోయిన్ గా పూజా హెగ్డే.. ఇతర కీలక పాత్రల్లో మలయాళ నటుడు జోజు జార్జ్, జయరామ్, కరుణకరణ్ నటించారు. నాని నటించిన ‘దసరా’ చిత్రానికి బాణీలు అందించిన సంతోశ్ నారాయణ్ ఈ మూవీకి కూడా సంగీతం అందిస్తున్నారు. సూర్య తన సొంత నిర్మాణ సంస్థ 2డీ బ్యానర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రెట్రో చిత్రాన్ని భారీగా నిర్మించారు.

# టైటిల్ కోసం రాజమౌళి కసరత్తు



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ‘ఎస్ఎస్ఎంబీ29’ చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. ‘మహారాజ్’ , ‘గరుడ’ అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా ‘జనరేషన్’ అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.



# ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె

చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగుపెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్షు కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక ‘గ్లోబల్ ఎంట్రపెన్యూర్షిప్ ఫెస్టివల్’లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి.

# తండేల్ రికార్డుల మోత



అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం ‘తండేల్’. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది ‘తండేల్’ కథ.ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్శకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా ‘తండేల్’ సత్తా చాటింది. ‘తండేల్’ సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా ‘తండేల్’ రికార్డ్ క్రియేట్ చేసింది.అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు.దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.